

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం

24 ఆగస్టు 2025 పేజీలు : 08


## మహిళల మోములో వెల్లివిరిస్తున్న ఆనందం

రూ.2.9 కోట్ల మేర లబ్ధి



జిల్లాలో తొలివారం 7.6 లక్షల మంది 'స్త్రీ శక్తి' ప్రయాణాలు

నెల్లూరు, మేజర్‌న్యూస్ :

జిల్లాలో స్త్రీశక్తి పథకం ఆరంభించాక తొలివారం 7,64,311 మంది మహిళలు ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకున్నారని జిల్లా ప్రజా రవాణా అధికారి షేక్ షమీమ్ తెలిపారు. శనివారం ఆమె కార్యాలయంలో మాట్లాడుతూ.. ఆగస్టు 15న ఈ పథకం ప్రారంభం కాగా, 22వ తేదీ వరకు పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ వంటి మూడు రకాల బస్‌లలో మొత్తం 14,88,537 మంది ప్రయాణించారన్నారు. వీరిలో మహిళలు 7,64,311 మంది కాగా, టికెట్లు తీసుకుని ప్రయాణించిన పురుషులు 7,24,226 మంది ఉన్నారు. ఈవిధంగా వారం రోజుల్లో కలిపి మహిళలకు రూ.2,91,98,935 మేర ఈ పథకం ద్వారా లబ్ధి కలిగిందన్నారు. స్త్రీ శక్తి పథకం ఆరంభమయ్యాక మూడు రకాల బస్సుల్లో మహిళా ప్రయాణికులు క్రమంగా పెరుగుతుండగా, పురుషుల సంఖ్య తగ్గుతోందని, గతంలో సగటున పురుష, మహిళా ప్రయాణికుల నిష్పత్తి 60:40గా ఉండేదని, స్త్రీ శక్తి పథకం మొదలయ్యాక పురుష ప్రయాణికుల సంఖ్య 48.65 శాతంగా ఉండగా, మహిళా ప్రయాణికుల సంఖ్య 51.35 శాతానికి పెరిగినట్లు ఆమె తెలియజేశారు.

### అభివృద్ధి సాధకుడు.. భవిష్యత్తు దార్శనికుడు

## మాజీ ఎమ్మెల్యే వంటేరు

పార్టీలో సముచిత స్థానం కల్పించాలని కోరుతున్న రెండు నియోజకవర్గాల కార్యకర్తలు



సీనియర్ ఎన్టీఆర్ అంటే.. వంటేరుకు ఎనలేని అభిమానం. తన ఎంటెక్ విద్య అయిపోయాక పారిశ్రామిక వేత్తగా తిరుగులేని స్థానానికి చేరుకున్నాక 1992లో తెలుగుదేశం పార్టీలో చేరి 1994లో కావలి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయినప్పటికీ నాటి సీఎం చంద్రబాబు ప్రోత్సాహంతో 1999లో మళ్ళీ పోటీ చేసి ఎమ్మెల్యేగా తిరుగులేని మెజారిటీతో గెలుపొందారు. – కావలి, మేజర్‌న్యూస్ :

2లో..









### పరిసరాల పరిశుభ్రత

## మనందరి బాధ్యత

మురికి కాలువలో పూడిక తీసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్

రోడ్డుపై నిలిచిన మురుగు నీటిని, బురదను పంచాయతీ కార్మికులతో కలిసి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్వయంగా శుభ్రం చేశారు.

లోపల పేజీలో












# కూటమి ప్రభుత్వానికి మహిళలందరూ అండగా నిలవాలి

## స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం చాలా మంచి పథకం : టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వానికి మహిళలందరూ అండగా నిలవాలని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కోరారు. శనివారం సాయంత్రం నగర మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ ఆధ్వర్యంలో జరిగిన నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో స్త్రీ శక్తి కార్యక్రమానికి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే 90 శాతం హామీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదన్నారు. ప్రతి ఒక్కరూ మాట్లాడుకునే విధంగా నెల్లూరు రూరల్ ను అభివృద్ధి చేస్తామన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయానికి ఎప్పుడైనా రావచ్చుని, ఏ సమస్య ఉన్నా, ఏ అవసరం ఉన్నా ఎమ్మెల్యే కార్యాలయం అందుబాటులో ఉంటుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించినా, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారన్నారు. నగర మాజీ మేయర్ నందిమండలం భాను శ్రీ మాట్లాడుతూ.. ప్రజలకు ఇంత మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని మరింత చేరువుగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు, నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ఎల్లవేళలా మహిళల ఆశీస్సులు ఉండాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రకేసరి జీవితం యువతకు ఆదర్శం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర్య సమర యోధులు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు త్యాగం చిరస్మరణీయమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. శనివారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా నగరంలోని వీపీఆర్ నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఆయన సేవలను ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చుకున్నారు. ప్రజా సేవకు జీవితాన్ని అంకితం చేసిన ప్రకాశం పంతులు నిస్వార్థ జీవితం భావితరాలకు ఆదర్శమని చెప్పారు. ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా విశేష సేవలు అందించారన్నారు. తిరుపతిలోని ప్రతిష్టాత్మక శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయానికి పునాదులు వేశారన్నారు. కృష్ణా నదిపై విజయవాడ వద్ద నిర్మించిన బ్యారేజ్‌ని పునర్ నిర్మించి రైతులను ఆదుకున్న మహానుభావులంటూ ప్రకాశం పంతులు పాలనా దక్షతను నెమరవేసుకున్నారు.

## ముత్తుకూరు, బ్రహ్మదేవి గ్రామాల్లో

# ఎరువుల దుకాణాలు తనిఖీ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వ్యవసాయ శాఖ అధికారులు శనివారం మండలంలో ఎరువుల దుకాణాలను విస్తృతంగా తనిఖీ చేశారు. పొదలకూరు సబ్ డివిజన్ ఏడిఏ శివ నాయక్ ఈ తనిఖీలు నిర్వహించినారు. ముత్తుకూరు తో పాటు బ్రహ్మదేవి గ్రామాల్లోని దుకాణాలు పరిశీలించి రికార్డులు సమగ్రంగా చూశారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం అమ్మకాలు చేయడం అదేవిధంగా నిల్వ రిజిస్టర్ మెయింటినెన్స్ తదితర అంశాలపైన లైసెన్స్ దారులతో మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఏడిఏ సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ జోత్స్న రాణి, తదితరులు పాల్గొన్నారు.

# వీపీఆర్ వికాస్‌తో యువతకు ప్రోత్సాహం

- ఇందుకూరుపేట మండల యువతకు క్రీడా కిట్ల పంపిణీ
- యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి
- క్రీడల్లో రాణించి నియోజకవర్గానికి మంచి పేరు తేవాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. అందుకే వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీపీఆర్ వికాస్ కార్యక్రమం కింద ఇందుకూరుపేట మండల యువతకు క్రీడా కిట్లు అందజేసినట్లు ఆమె చెప్పారు. శనివారం నెల్లూరులోని వీపీఆర్ నివాసంలో మండల యువతకు 35 క్రికెట్, 35 వాలీబాల్ కిట్లను యువతకు స్థానిక నాయకుల చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ.. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీపీఆర్ వికాస్ పేరుతో యువతకు కిట్లు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆమె సూచించారు. యువత క్రీడల్లో రాణిస్తూ అటు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం పొందాలన్నారు. క్రీడల్లో యువత రాణించి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల పార్టీ ఏకొళ్లు పవన్ రెడ్డి, రావిళ్ల వీరేంద్ర నాయుడు, చెంచు కిషోర్ బాబు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సాధకుడు.. భవిష్యత్తు దార్శనికుడు మాజీ ఎమ్మెల్యే వంటేరు

## పార్టీలో సముచిత స్థానం కల్పించాలని కోరుతున్న రెండు నియోజకవర్గాల కార్యకర్తలు

**కావలి, మేజర్‌న్యూస్ :**

రాజకీయాలు అంటే ప్రజల ఆర్థిక స్థితిగతులను మార్చేవిగా ఉండాలన్న వంటేరు తాను ఎమ్మెల్యేగా ఉన్న ఐదేళ్లలో అనేక దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారాలు చూపడమే కాక భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడే అనేక వసతులు కల్పించగలిగారు. కావలి కాలువకు ఒక రూపు తెచ్చి కేవలం 24 గంటల్లో సంగం నుంచి కావలికి నీరు చేరేలా ఆధునీకరణ పనులు పూర్తి చేశారు. నాడు ఆర్థిక వనరులు అంతంత మాత్రమే ఐనా నాలుగైదు గ్రాంట్లు కలిపి కావలి రైతులకు సాగు నీరు అందించిన ఘనత వంటేరుదే. నేడు తగు నీటి కొరత లేని కావలి పట్టణాన్ని చూడగలుగుతున్నామంటే అది వంటేరు ఘనతే. చిన్న క్రాక చేరువునుంచి పైప్ లైన్ నడిపి 2040 వరకు అవసరాలు తీర్చగలిగే సమ్మర్ ట్యాంక్ నిర్మించి ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేసి ఇంటింటికి శుద్ధి జలాలు అందించిన ఘనత వారిదే. బాపూజీ నగర్ లో పది ఎకరాల విస్తీర్ణంలో మినీ గ్రౌండ్ కోసం స్థలం కేటాయింపు, అక్కడే 5 ఎకరాలు పోలీస్ గ్రౌండ్ కోసం స్థలం రిజర్వ్ చేయగా, రైతు బజారు నిర్మాణం మరో విజయం. అంతే కాకుండా కావలి పారిశ్రామిక పట్టణం కావాలని కలలు గన్న వంటేరు సాకారం కావాలంటే రామయ్య పట్నం పోర్ట్ నిర్మాణం కోసం పరితపించారు. ఆయన ఆధ్వర్యంలో 2016లో జరిగిన ఉద్యమం పార్టీలను, ప్రభుత్వాలను కదిలించగా 2018 లో సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయగా పనులు



జరుగుతున్నాయి.

ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్‌గా, ఎమ్మెల్యేగా పనిచేసిన వంటేరు వేణుగోపాల్ రెడ్డి టీడీపీ క్లిష్ట సమయంలో ఉండగా 2011 బై ఎలక్షన్‌లో ఒకసారి, 2014 సార్వత్రిక ఎన్నికల్లో ఓసారి పార్టీ ఆదేశానుసారం రెండుమార్లు నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచారు.

### నేడు..

నాడు జిల్లా, రాష్ట్రస్థాయిలో చక్రం తిప్పిన వంటేరు.. నేడు రాజకీయంగా పార్టీలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉండగా ఉదయగిరి, కావలి రెండు నియోజకవర్గాలలో పార్టీ కార్యకర్తలు తీవ్ర వేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో ఎలా ఉన్నా, తన సొంత మండలం జలదంకిలో కానీ, సొంత పంచాయతీ గ్రామం బ్రాహ్మణ క్రాకలో కానీ వంటేరుని పరిగణలోకి తీసుకోకుండా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నిర్ణయాలు తీసుకుంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సంగతి అటుంచి.. కనీసం బ్రాహ్మణ క్రాక గ్రామ పార్టీ కమిటీలు వ్యవహారం కూడా వంటేరు పరోక్షంలోనే జరిగిపోయినట్టు కథనాలు ఉన్నాయి. అటు పార్టీకి, ఇటు ప్రజలకు విశేష రీతిలో సేవలు అందించిన వంటేరుకు గురుతర బాధ్యతలు అప్పగించాలని, పార్టీ, ప్రభుత్వ అధినేతలు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లను కార్యకర్తలు, అభిమానులు కోరుతున్నారు. ఈ విషయంలో ఎంపీ వేమిరెడ్డి దంపతులు సైతం చొరవ చూపాలని కోరుతున్న పరిస్థితి గ్రామసీమల్లో నెలకొని ఉంది.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

- మురికి కాలువలో పూడిక తీసి
- స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్రలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలోని సినిమా హాల్ సెంటర్ నందు నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో శనివారం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డుపై నిలిచిన మురుగు నీటిని, బురదను పంచాయతీ కార్మికులతో కలిసి స్వయంగా శుభ్రం చేశారు. డ్రైనేజీలో ఉన్న పూడికను తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని తెలిపారు. ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. తద్వారా వ్యాధులు ప్రాబలకుండా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. అనంతరం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీలో పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సిహెచ్ బయన్న ఎంపీడీఓ అప్పాజీ తహసీల్దార్ రామ్మోహనరావు పంచాయతీ కార్యదర్శి కరీముల్లాటిడిపి నాయకులు బొజ్జ నరసింహులు, రియాజ్, సందని, నల్లి పోగు నరసింహులు, బొజ్జ శ్రీనివాసులు, గడ్డం వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీనివాసులు ఓబుల్ రెడ్డి సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్స్, అంగన్వాడీ సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మాన్ సూన్ హైజిన్ అనే థీమ్‌తో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో శనివారం జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ.. వర్షాకాలం అనగానే మనం ఊహించేది- మట్టి వాసన, పచ్చటి ప్రకృతి, వానచినుకుల చప్పుళ్ళు. కానీ అదే వర్షం, మన ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి తీసుకెళ్ళే అవకాశం కూడా ఉందని అన్నారు. ఎందుకంటే వర్షాకాలంలో నీటి మలినత, తడి వాతావరణం, దోమల వృద్ధి వంటి పరిస్థితులు పలు వ్యాధులకు దారి తీస్తాయని తెలిపారు. ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, వైరల్ ఫీవర్, ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు వంటి వ్యాధులు ఎక్కువగా ప్రబలుతాయి అన్నారు. ఈ వ్యాధుల నుంచి మనం రక్షించుకోవాలంటే, సరైన పరిశుభ్రతా అలవాట్లు అవలంబించాలని అన్నారు. ఇవే మన ఆరోగ్యానికి రక్షణ కవచంగా నిలుస్తాయని తెలిపారు. నీటి పరిశుభ్రత- జీవనాధారం శుద్ధంగా ఉండాలని ఆహార పరిశుభ్రత- ఆరోగ్యానికి ద్వారం చేతుల శుభ్రత-చిన్న అలవాటు, గొప్ప రక్షణ దుస్తులు, శరీర పరిశుభ్రత దోమల నివారణ-మలేరియా, డెంగ్యూకు చెక్ ఇమ్యూనిటీ పెంపుకు ఆహార అలవాట్లు పర్యావరణ పరిశుభ్రత-చుట్టూ ఉండే స్వచ్ఛత మన ఆరోగ్యం మన చేతుల్లో ఉందని మనం పాటించే చిన్నపాటి పరిశుభ్రతా అలవాట్లే మన కుటుంబానికి, సమాజానికి పెద్ద రక్షణగా నిలుస్తాయని అన్నారు. అలాగే పిల్లలకూ, పెద్దలకూ పరిశుభ్రతపై అవగాహన కలిగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు.అందుకే మన అందరం వర్షాకాలాన్ని ఆనందంగా గడపాలంటే శుభ్రతనే మన జీవనశైలిగా మార్చుకోవాలని, ఆరోగ్యమే - మహాభాగ్యం అన్న నినాదానికి అర్థం చేసుకొని, ప్రతి ఒక్కరూ శుభ్రత పాటిద్దాం అని, మన ఆరోగ్యానికి మనమే రక్షకులం కావాలని అన్నారు. అలాగే, గ్రామాలలో మురికి కాలువలు శుభ్రపరచడం, దోమల నివారణకు ఫాగింగ్ చేయడం, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం ఇలాంటి కార్యక్రమాలు పంచాయతీ సిబ్బంది నిరంతరం చేపట్టి ప్రజలు రోగాలబారిన పడకుండా చూడాలని అన్నారు. అలాగే, ప్రభుత్వ ఉద్యోగులు వారు పని చేసే కార్యాలయాల పరిసరాలు శుభ్రంగా ఉంచుకొని మార్గదర్శకులుగా నిలవాలని అన్నారు. అనంతరం కార్యాలయంలోని అన్ని సెక్షన్లను తనిఖీ చేసి పరిపాలధికారులకు మీ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో మోహన్ రావు, ఆత్మకూరు జెడ్పిటిసి సభ్యులు లక్ష్మీ ప్రసన్న, అందరు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మోడల్ హైస్కూల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మోడల్ హైస్కూల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు ప్రతి నెల 4 వ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర' లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి వి.సుజాత ఆధ్వర్యంలో ప్రభుత్వ మోడల్ హై స్కూల్ సంత పేట (గుంట బడి) నందు శనివారం విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, వర్షాకాలంలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ఓ వి.సుజాత మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి హ్యాండ్ వాష్‌లో కచ్చితంగా ఆరు సూత్రాలు పాటించాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు ప్రతి ఒక్కరూ వారి వారి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కోవాలని, ప్రస్తుతం వర్షాకాలం కావటం వల్ల నీరు కలుషితమై ప్రజలు అనారోగ్య సమస్యలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వీటిపై వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలియజేశారు. అనంతరం జిల్లా మలేరియా అధికారిణి మాట్లాడుతూ.. వ్యక్తిగత పరిశుభ్రత ఖచ్చితంగా పాటిస్తూ మంచి ఆరోగ్యవంతులుగా ఎదగాలని ఇంటి పరిసరాలలో అనవసరపు నీటి నిల్వలు లేకుండా పరిశుభ్రత పాటించి దోమల ద్వారా వచ్చే వ్యాధుల నుంచి రక్షణ పొందాలని తెలియజేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఇన్‌చార్జ్ డి.రాధయ్య మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు స్వచ్ఛమైన ఆర్‌ఓ మినరల్ వాటర్ అందజేసి నీటి ద్వారా వచ్చే వ్యాధులను నివారించాలని, మాన్ సూన్ హైజిన్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూలు హెచ్ఎం దయాకర్ సహాయ మలేరియా ఆఫీసర్ వి.నాగార్జున రావు ఆర్ డబ్ల్యూఎస్ సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది, మలేరియా విభాగపు సిబ్బంది, కోటమిట్ట వైద్యాధికారి ఎండి జునైద్ సిద్ధిఖీ సిబ్బంది, వివిధ విభాగాల అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉదయగిరిని జిల్లా చేయాలని వినతి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు కొత్త జిల్లాల పేర్ల మార్పులు చేయడం సరిహద్దులు చేర్పులు మార్పులు చేయడానికి అధ్యయనం చేయడం కోసం మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించడం జరిగింది. ఇందులో భాగంగా మంత్రివర్గ ఉప సంఘం ఏమైనా సూచనలు సలహాలు అర్జీలా రూపంలో ఇవ్వమని కోరడం జరిగింది. ఉదయగిరి జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల అమరావతిలో ఉన్న మంత్రివర్గ ఉపసంఘాన్ని కలిసి ఉదయగిరి జిల్లా చేయాలని వినతిపత్రాన్ని సమర్పించడం జరిగింది. వెనుకబడిన అనాదిగా నిర్లక్ష్యానికి నిరాదరణకు గురైన ఉదయగిరి ప్రాంతాన్ని జిల్లా చేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఈ ప్రాంతంలో ఉన్నటువంటి వివిధ రాజకీయ పార్టీల నాయకులు అందులో భాగంగా శనివారం వైసిపి నాయకులు ఉదయగిరి మండల తహసిల్దార్‌ని కలిసి ఉదయగిరి జిల్లా చేయాలని మంత్రి వర్గ ఉపసంఘానికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముట్టుకుందు తిరుపతిరెడ్డి పెద్దిరెడ్డి సోమిరెడ్డి రమణారెడ్డి చెన్నయ్య ఉప్పుటూరి హరి ఈర్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్రకై విద్యార్థులచే ప్రతిజ్ఞ



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** విద్యార్థుల చైతన్యం సమాజ వికాసానికి సోపానం అందుకే ముందుగా చైతన్యపరిచేది విద్యార్థులనే అంటు డా వి.కరుణాకర్ విద్యార్థులచే స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమాన్ని ఇనమడుగులోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని డా కరుణాకర్ ఇనమడుగు గ్రామంలో నిర్వహించారు. పరిసరాలను శుభ్రపరుస్తు ప్రజలను కూడ చైతన్యపరిచరు. పరిసరాల్లో బ్లీచింగ్ పిచకారి చెస్తు దోమలు వృద్ధి చెందకుండా తీసుకొవాల్సిన జాగ్రత్తలను సూచించారు రోగము వచ్చిన తరువాత చికిత్సకంటె రోగాలు రాకుండా వ్యక్తిగత, పరిసరాల శుభ్రత ద్వార నిరోదించ వచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో వైద్యశిబ్బంది విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ పథకాలపై అవగాహన పెంచాలి

- సామాజికవేత్త మాలకొండరెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో గిరిజనులు ప్రభుత్వ గిరిజన సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకొని అభ్యున్నతి చెందాలని మాజీ జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎం.మాలకొండరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా సంచార వృత్తి చేసుకుంటూ నిరుపేదలుగా జీవిస్తూ అభివృద్ధికి దూరంగా జీవిస్తున్న గిరిజనులు వారి బిడ్డలకు విద్యాబుద్ధులు నేర్పించి వారు నివసిస్తున్న కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించి ప్రతి గిరిజన కాలనీకి సామాజిక భవనాన్ని నిర్మించడానికి ప్రభుత్వాలు ప్రజా ప్రతినిధులు అధికారులు నిరంతరం కృషి చేయాలని కోరినారు. భారత రాజ్యాంగం నిర్మాతలు కలలు కన్నా సమాజం కొరకు అప్పట్లో భారతరత్న బిఆర్ అంబేద్కర్, ఐఎఎస్ అధికారి ఎస్సార్ శంకరు నెల్లూరు చెందిన గిరిజనుల కంటి వెలుగు వెన్నెల కంటి రాఘవయ్యలాంటి మహానుభావులు సమాజంలో గిరిజనులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని వారు జీవితాంతం కృషి చేశారు. అలాగే పౌర సంస్థలు గిరిజనులను చైతన్యపరిచి చట్టసభల్లో ప్రాతినిధ్యాన్ని పెంచి నాయ కత్వాన్ని కూడా పెంచాలని కోరారు. అలాగే గిరిజనులకు లోక్ అదాలత్ ద్వారాఉచిత న్యాయం, న్యాయ సహాయం కూడా న్యాయమూర్తులు అందిస్తారని తెలిపారు.

# పసిబిడ్డను వదిలి వెళ్ళిన గుర్తుతెలియని మహిళ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ నందు 8.5.2025 తేదీన గుర్తు తెలియని మహిళ నెల దాటని బాబుని తీసుకొని వచ్చి హాస్పిటల్ నందు అడ్మిట్ చేసింది. కొన్ని రోజుల తరువాత గుర్తు తెలియని మహిళ బిడ్డను వదిలి వెళ్ళిపోయింది. ఈ విషయాన్ని హాస్పిటల్స్ సిబ్బంది జిల్లా బాలల సంరక్షణ అధికారి అయిన బి.సురేష్‌కి తెలియజేయడం జరిగింది. వెంటనే ఈ విషయాన్ని పోలీస్ సిబ్బందికి ఇన్ఫర్మేషన్ ఇవ్వగా, వెంటనే పోలీసు వారు వచ్చి అక్కడ అంతా ఎంక్వైరీ చేయగా గుర్తు తెలియని మహిళ ఎక్కడ కనిపించపోవటంతో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింది. అలాగే ఆ బాబు ఆరోగ్య పరిస్థితి సరిగా లేనందువలన మెరుగైన వైద్యం కోసం ఎస్ఎన్‌సియూ నందు అడ్మిట్ చేసి మెరుగైన వైద్య అందించడం జరిగింది. బాబు ఆరోగ్యం మెరుగైన తర్వాత 23.8.2025 తేదీన జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారిని బి.హేన సుజన్, జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.సురేష్‌కి హాస్పిటల్ సిబ్బంది వారు బాబుని అప్పగించడం జరిగింది. ఈ బాబును సిడబ్ల్యూసి ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లాలో ఉన్న శిశు గృహ నందు జాయిన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్డాక్టర్ శివరాముడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కరిముల్లా, డాక్టర్ గ్రేసీ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమంత్ కుమార్, సిహెచ్ సమత, పిఓ ఎన్ఐసి పోలీసు సిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా టంగుటూరు ప్రకాశం పంతులు జయంతి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాల ఉదయగిరిలో శని వారం టంగుటూరి ప్రకాశం పంతులు 153 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి ఇన్‌చార్జ్ అసోసియేట్ డీన్ డాక్టర్ టి.గోపికృష్ణ పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. టంగుటూరి ప్రకాశం పంతులు భారతదేశానికి చెందిన న్యాయవాది, వలసవాద వ్యతిరేక జాతీయవాది, రాజకీయ నాయకుడు, సంఘ సంస్కర్త అని బ్రిటిష్ పాలనలో ఉన్న మద్రాస్ ప్రెసిడెన్సీ కి ముఖ్యమంత్రిగా కూడా ఉన్నారని, అలాగే ఆంధ్ర రాష్ట్రం మద్రాస్ నుంచి విడిపోయాక ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా ఉన్నారని టంగుటూరికు ఆంధ్ర కేసరి (ఆంధ్ర సింహం) అనే బిరుదు కూడా ఉందని, ప్రకాశం పంతులు గారి పటిమను విద్యార్థిని విద్యార్థులకు విశదీకరించారు. అలాగే ఆంధ్ర కేసరి లేట్ టంగుటూరి ప్రకాశం పంతులు జీవిత చరిత్రను జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ జి.రమేష్ వివరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు డాక్టర్ సునీత డాక్టర్ కిషన్ లహరి, బోధనేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ..

# మాట ఇచ్చారు అమలుపరిచారు

- మెగా డీఎస్సీ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు
- కూటమి ప్రభుత్వానికి, మీకు ప్రత్యేక ధన్యవాదాలు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ, అనే నినాదాన్ని వంద శాతం అమలుపరుస్తూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పదవీ ప్రమాణ స్వీకారం రోజున చేసిన తొలి సంతకాన్ని ఇచ్చిన మాట ప్రకారం అమలు చేశారని, మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగం సంపాదించుకున్నామని, సబ్జెక్టు ఉపాధ్యాయులుగా ఎన్నికైన ఇండ్ల చంద్రశేఖర్, కోమగిరి నారాయణ ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జలదంకి మండలం పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ గారి వద్దకు ఉపాధ్యాయులుగా ఉద్యోగం సంపాదించుకున్న, జలదంకి మండలం నెహ్రూ కాలనీకి చెందిన ఇండ్ల చంద్రశేఖర్, కోమగిరి నారాయణలు వచ్చి ఎమ్మెల్యేకి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2018లో డీఎస్సీ కోసం కోర్సు చేసి ఎదురు చూశానని, అయినా అప్పటి ప్రభుత్వం డీఎస్సీ ఏర్పాటు చేయకపోవడంతో నిరుత్సాహం పొందామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వస్తే వంద శాతం ఉద్యోగం గ్యారెంటీ అని ఎదురు చూశానని ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీని అమలు పరిచారని, డీఎస్సీ పరీక్ష రాసిన మాకు వచ్చిన ఫలితాల జాబితాలో ఉద్యోగం వచ్చిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కలకు, కూటమి నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా రాపూరు చంద్రశేఖర్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆశీస్సులతో నెల్లూరు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూరు గ్రామానికి చెందిన టిడిపి నేత రాపూరు చంద్రశేఖర్ నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాపూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి తనకు వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ అభివృద్ధికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటేపల్లిలో రైతులకు వ్యవసాయ శిక్షణ



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం కంటేపల్లిలో ఆత్మ (ఏటీఎంఏ) ఆధ్వర్యంలో రైతులకు శుక్రవారం శిక్షణా కార్య క్రమం జరిగింది. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కె.కిరణ్ కుమార్‌రెడ్డి వరి పంటలో జీవన ఎరువుల వినియోగం, సస్య రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి డి.హరి కరుణాకర్‌రెడ్డి రైతు లకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సమగ్రఎరువుల యాజమాన్యం, మేలైన వరి వంగడాలు, ప్రత్యామ్నాయ పంటలు, ప్రభుత్వ రాయితీ పథకా లపై వివరించారు. నానో యూరియా, నానో (డిఏపి) ప్రయోజనాలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## ఆంధ్ర కేసరి టంగుటూరికి ఘన నివాళి



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన చేజర్ల తహసీల్దార్, ఎంపీడీఓ శుక్రవారం కార్యాలంలో వారిచిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆయన దేశానికి చేసిన సేవలను, ముఖ్యంగా ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయడంలో ఆయన కృషిని గుర్తు చేసుకున్నారు. ఆగష్టు 23న టంగుటూరి ప్రకాశం జయంతి ఆగష్టు 23, 1872న జన్మించిన టంగుటూరి ప్రకాశం, ఒక ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, న్యాయవాది మరియు రాజకీయవేత్త. ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా, ఆంధ్ర కేసరిగా ఆయన ప్రసిద్ధి చెందారు. ఆయన బడుగు బలహీన వర్గాల నుండి వచ్చి, వారాలు చేసుకుంటూ చదువుకుని, ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం విశేషం. ఆయన సేవలు ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయడంలో ఆయన పాత్ర చాలా కీలకం. దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆయన ముఖ్యమైన పాత్ర పోషించారు. ఈ సందర్భంగా, తెలుగు ప్రజలు ఆయన త్యాగాలను, దేశభక్తిని గుర్తు చేసుకుంటూ ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి.మురళి, డిప్యూటీ ఎంపీడీవో, కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# కావలి ప్రత్యేక జిల్లా కోరుతూ కరపత్ర ఆవిష్కరణ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలిని జిల్లాగా ప్రకటించాలని కోరుతూ, కావలి జిల్లా సాధన సమితి సభ్యులు శనివారం కావలి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి అనం తరం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కావలి జిల్లా సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ.. కావలి జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను వివరించడానికి, కావలి జిల్లా ఏర్పడితే జరిగే అభివృద్ధి, కావలి జిల్లాగా ఏర్పడకపోతే జరిగే నష్టాలను ప్రజలకు వివరించడానికి ఈ కరపత్రాన్ని విడుదల చేస్తున్నట్లు కావలి జిల్లా సాధన సమితి సభ్యులు తెలిపారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణలో నెల్లూరు జిల్లా తీవ్రంగా నష్టపోతుందని అందులో భాగంగా కావలి ప్రాంతం మరింతగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఎటువంటి పరిశ్రమలు లేని పోర్టులు లేని ప్రాంతంగా మిగిలిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో కావలి కందుకూరు ఉదయగిరి కోవూరు, ఆత్మకూరులోని ఉత్తర ప్రాంతాలును కలిపి కావలి జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరారు. కావలి జిల్లా కావడానికి కావలసిన అన్ని రకాల సౌకర్యాలు, అనుకూలతలు మెండుగా ఉన్నాయని అన్నారు. విశాలమైన సముద్రతీరం, నేషనల్ హైవే, రైల్వే మార్గం, ముంబై జాతీయ రహదారి వంటి అనుకూలతలు, విశాలమైన ప్రభుత్వ భూములు, పేరెందుకు గన్న విద్యాసంస్థలు, దగదర్తి ఏర్పోర్ట్, బిట్రగుంట రైల్వే హబ్, తదితర అనుకూలతలు ఉన్న ఈ సమయంలో కావాలని జిల్లాగా ప్రకటించాలని కోరారు. కావలి జిల్లాగా ఏర్పడకపోతే భవిష్యత్తులో విద్యార్థులు ఇతర జిల్లాలకు నాన్ లోకల్‌గా మారి ఉపాధి అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉంది. జిల్లాక ఏర్పడితే వచ్చే పరిశ్రమలు విద్యార్థులకు అపారమైన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. రాజకీయంగా మంత్రివర్గంలో స్థానం లభించడం వలన జిల్లా అభివృద్ధికి కావలసినటువంటి నిధులు పుష్కలంగా వస్తాయి. అనేక యూనివర్సిటీలో పేరింటికి కన్నా విద్యాసంస్థలు వచ్చే అవకాశం ఉంటుంది. కావలి జిల్లాగా ఏర్పడడానికి ఇది మంచి అనుకూలమైనటువంటి సమయం. కావలి ప్రాంత ప్రజలు ప్రముఖులు అన్ని రంగాల ప్రజలు కావలి జిల్లా కోసం జరిగే ఉద్యమంలో పాల్గొంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కావలి జిల్లా సాధన సమితి సభ్యులు పులి చక్రపాణి కరవది భాస్కర్ పులి రజిని,అక్కిలి గుంట రమేష్, గుడిపల్లి వేణు, మాకన కిషోర్, సిద్దు, ఐజాక్, దానియేలు తదితరులు ఉన్నారు.

# ఎంజే మాణిక్యరావు శతజయంతి ఉత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమం



**కావలి, మేజర్‌న్యూస్ :** జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో అధ్యాపక ఉద్యమ నేత అయిన ఎంజే మాణిక్యరావు శతజయంతి ఉత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం ఉదయం కళాశాలలోని శంకరం హాల్ నందు ప్రారంబించారు. ఈ ఉత్సవాలను జవహర్ భారతి అధ్యాపక సంఘం, ఎంజీఎం మెమోరియల్ కమిటీ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధ్యాపక సంఘం అధ్యక్షులు అయిన డాక్టర్ పి.ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.సుధాకర్ రెడ్డి ప్రసంగిస్తూ ఎయిడెడ్ అధ్యా పకులకు వేతనాలు సాధించడంలో, పెన్షన్ సౌకర్యం పొందుటలో, జీతాలు వారి వారి అకౌంట్లకు నేరుగా జమ అయ్యే సదుపాయం మాణిక్యరావు కృషి ఎంతో ఉంది అని తెలిపారు. ఎంజెఎం మెమోరియల్ కమిటీ సెక్రటరీ, గుంటూరు ఏ.సీ. కళాశాల ప్రిన్సిపాల్ అయిన డాక్టర్ ఎం.మోజెస్ మాట్లాడుతూ.. ఎయిడెడ్ వ్యవస్థ బలోపేతానికి, వైభవానికి మాణిక్యరావు ఆవిరళ కృషి, సేవానిరతే కారణమని తెలిపారు. కళాశాల విశ్రాంత అధ్యాపకులువి. చెంచయ్య ప్రసంగిస్తూ మాణిక్యరావు జీవితమంతా అధ్యాపకుల శ్రేయస్సు కోసమే వెచ్చించడం జరిగిందని తెలిపారు. ఎంజేఎం మెమోరియల్ కమిటీ జాయింట్ సెక్రెటరీ, మాణిక్యరావు రావు కుమారుడైన విజయ్ కుమార్ మాట్లాడుతూ.. జీవితంలో పదిమంది ఎదుగుదలకు ఎప్పుడు తోడ్పడుతూ, ఉండమని తన తండ్రి తెలియజేసేవారని దానిని అనుసరిస్తున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రదానం చేయబడింది.

# ఆర్‌ఎస్‌ఆర్‌లో ఏఐ సైబర్ సెక్యూరిటీపై ప్రత్యేక సదస్సు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఆగస్టు 22, 23 తేదీల్లో 'ఆధునిక రక్షణ సాంకేతికాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, ఇండస్ట్రీ రెడినెస్' అంశాలపై రెండు రోజుల నిపుణుల ఉపన్యాసాలు జరిగాయి. ఈ సదస్సులకు సీనియర్ నావల్ వెటరన్, చీఫ్ స్ట్రాటజిక్ డిఫెన్స్ అడ్వైజర్ కమాండర్ వైవివి ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. మొదటి రోజు ఆయన రక్షణ సాంకేతికాలు, దేశ నిర్మాణంలో ఇంజనీరింగ్ పాత్రపై విద్యార్థులను ప్రేరేపించారు. రెండవ రోజు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీపై ఉపన్యాసాలతోపాటు, అధ్యాపకులకు ఇండస్ట్రీ 4.0పై సూచనలు అందించారు. రెండు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థులు ఉత్సాహభరితమైన భాగస్వామ్యం, ప్రశ్నలతో కూడిన చర్చలతో చురుకుగా సాగింది. రక్షణ సాంకేతికాలను విద్యతో అనుసంధానించి వివరించిన కమాండర్ ప్రసాద్ ఆలోచనలు అందరికీ ప్రేరణాత్మకంగా నిలిచాయి. డైరెక్టర్ డా. కె.రాజా రెడ్డి, ప్రిన్సిపాల్ డా. పి.వి.ఎన్. రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్‌వి రమణారెడ్డి అన్ని విభాగాలు అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని కమాండర్ ప్రసాద్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులకు సేవ చేసి ఎమ్మెల్యేకి మంచి పేరు తెస్తాం




**జలదంకి, మేజర్‌న్యూస్ :** సొసైటీ అధ్యక్షునిగా డైరెక్టర్లుగా జలంకి మండల రైతాంగానికి సేవలు చేసి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి, తెలుగుదేశం పార్టీకి మంచి పేరు తెస్తామని సొసైటీ అధ్యక్షులు అప్పల నాయుడు, డైరెక్టర్లు మధుసూదన్ రెడ్డి, జానీలు స్పష్టం చేశారు. శుక్రవారం రాత్రి వింజమూరు ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎంతో నమ్మకంతో ఎమ్మెల్యే తమకు సొసైటీ బాధ్యతలు అప్పజెప్పారని, రైతన్నల శ్రేయస్సు ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. జనసేన పార్టీ నుంచి డైరెక్టర్‌గా తనను ఎంపిక చేసిన జనసేన పార్టీ నేతలకు, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు సొసైటీ డైరెక్టర్ జానీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వారికి మండల కూటమి అభినందనలు తెలిపారు. పాల్గొన్నారు.

## స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించిన డిప్యూటీ కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు స్థానిక మన్సూర్ నగర్ ప్రాంతంలో శనివారం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించి పారిశుధ్య నిర్వహణ ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కోసం నిర్దేశించిన కార్యక్రమాలలో భాగస్వాములై, తమ పరిధిలో చైతన్యం పెంచుకొని ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు జాఫర్ షరీఫ్, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రభుత్వ భూమిలో నిర్మాణం ఏమిటి..

## రికార్డులు తీసుకురండి

● గ్రామ రెవెన్యూ అధికారి రమణయ్య



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేయడం ఏమిటని ముత్తుకూరు గ్రామ వీఆర్ఓ రమణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని బీసీ కాలనీ ప్రాంతంలో అక్రమ భవన నిర్మాణాన్ని పరిశీలించారు. గతంలో ఈ ప్రాంతంలో హాస్టల్ భవనంతోపాటు బలహీన వర్గాల కుటుంబాలకు గృహాల నిర్మాణం కొరకు వేసిన శిలాఫలకం ధ్వంసం చేసి ప్లాట్ ఫామ్ నిర్మాణం చేశారని గోపాల్ అనే వ్యక్తిపై అధికార పార్టీ నాయకులు శ్రీనివాస్ యాదవ్ ఫిర్యాదు చేయగా వీఆర్వో పరిశీలించారు. రెవెన్యూ శాఖ అధికారులు ఆదేశాల మేరకు పరిశీలన చేసినట్లు వీఆర్వో తెలియజేశారు. అనుమతులు లేకుండా సర్వే నెంబర్లు మార్చి నిర్మాణం చేయడంపై వీఆర్వో ప్రశ్నించారు. రికార్డు తీసుకొని సోమవారం రెవెన్యూ శాఖ అధికారులను కలవాలని భవన నిర్మాణం చేసిన గోపాల్ ను ఫోన్లో ఆదేశించారు.

# డిఎం అండ్ హెచ్ఓ కార్యాలయంలో స్వర్ణాంధ్ర.. స్వచ్ఛంధ్ర



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయం నందు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు ప్రతి నెల 4వ శనివారం నిర్వహిస్తున్న 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛఆంధ్ర' లో భాగంగా డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం నందు శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ వి.సుజాత ఆధ్వర్యములో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా తొలుత స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేసి, తదుపరి కార్యాలయం ఆవరణంలో పరిసరాలను పరిశుభ్రపరిచి, ప్లాస్టిక్ వ్యర్థాల తొలిగించి, చెట్లకు పాదులు చేసి నీరు పట్టడ మైనది. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ఓ వి.సుజాత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి వారి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవా లని, ప్రస్తుతం వర్షాకాలం కావటం వల్ల నీరు కలుషితమై ప్రజలు అనారోగ్య సమస్యలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వీటిపై వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్‌గా మార్చుటకు ప్రజలను భాగస్వాములగా చేయుటకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ డాక్టర్ రమేష్, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ డిస్టిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.సుధీర్ కుమార్, డిఎంఓ హుసేనమ్మ, డెమో కె.కనకరత్నం, న్యూక్లియస్ వైద్యాధికారి డాక్టర్ సురేంద్ర, డాక్టర్ బాస్కర్, వైద్యాధికారి డాక్టర్ బ్రంహేశ్వర్ నాయుడు, ఏఓ నిశాంత్ రెడ్డి, సర్వీస్ ఇంజనీర్ బాలాజీ, ఫార్మసీ అధికారి రాధా, డిప్యూటీ హెచ్ఈఓ ఏ.వేంకటేశు, ఏఎంఓ వి.నాగార్జున, ఆఫీసు సూపరింటెండెంట్లు వేంకటేశ్వరరావు, విజయకుమారి వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన జాతీయ వ్యాధి నిరోధక కార్యక్రమం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జాతీయ వ్యాధి నిరోధక కార్యక్రమ ముగింపు రోజు కార్యక్రమాన్ని జలదంకిలో శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధ్యక్షులుగా శ్రీ సాయి కరస్పాండెంట్ అయ్యల రెడ్డి పాల్గొనినారు. కార్యక్రమ ప్రోగ్రామ్ కార్యకర్తలుగా డీహెచ్ఈఓ హరిప్రసాద్‌చ ఎంపీహెచ్ఏ క్రిష్ణ వేణి, ఆశావర్కర్ మానస పాలుగోన్నారు. శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ సెమినార్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 5, 10 సం వయస్సు కలిగిన విద్యార్థులకు డీపీటీ, టడీ టీకాలు వేసినారు. హరిప్రసాద్ ఈ టీకాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనుసంధానంగా దోమలు రకాలు, వాటివల్ల వచ్చే రోగాల రకాలు తెలియజేశారు. కరస్పాండెంట్ అయ్యలరెడ్డి ఒక మంచి అవగాహనతో ర్యాలీ నడిపించి వారందరితో మానవ హారాన్ని వేయించి ఉతేజ పరిచినారు. శ్రీ సాయి అధ్యాపక బృందం పిల్లలను చక్కగా దగ్గరకు తీసుకొని ఎటువంటి వత్తిడి లేకుండా టీకాలు వేయించడం హర్షించదగ్గ అంశం. హరిప్రసాద్ గాన లహరి దోమల పాటతో, లయబద్ధ డప్పు తో పిల్లలను ఉర్రూతలూగించడం మరో ఆకర్షణగా నిలిచింది. అద్భుత పిల్లల చప్పుళ్ళ మోతతో, ధన్యవాదాలతో కార్యక్రమం నిర్వహించారు.

## పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ..




**చేజర్ల, మేజర్‌న్యూస్ :** ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని వర్షాకాలంలో విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని డిప్యూటీ ఎంపీడీవో సూచించారు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రమైన చేజర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ ద్వారా ప్రజలకు వర్షాకాల పరిశుభ్రతపై అవగాహన సమావేశం నిర్వహించారు.ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రతినెల స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన్యత అంశం ఇస్తుందని ఈనెల అంశం వర్షాకాల పరిశుభ్రత అని తెలిపారు. వర్షాకాలంలో ఎక్కువగా మలేరియా డెంగ్యూ విష జ్వరాలు వస్తాయని ప్రధానంగా మురుగునీరు నిల్వ ఉండటం వల్ల జ్వరాలు వస్తాయని వెల్లడించారు విష జ్వరాలను నిర్మూలించేందుకు ప్రజలందరూ నివాసాల్లో మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు ప్రజలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రీను, ఉపాధ్యాలు, సచివాలయం సిబ్బంది, పొదుపు సభ్యులు, విద్యార్థులు పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాకర్లకు సన్మానం : నూతన డైరెక్టర్లు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఆఫీసులో శనివారం సాయంత్రం వింజమూరు కో ఆపరేటివ్ సొసైటీ నూతన డైరెక్టర్‌గా ఎంపికైన గని శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి ధన్యవాదాలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు డైరెక్టర్ పదవి రావడానికి సహకరించిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నా బాధ్యతను సక్రమంగా నిర్వహించి ఎమ్మెల్యే పేరును అలాగే స్థానిక నాయకుల పేర్లను నిలుపుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి సొసైటీ మాజీ చైర్మన్ జూపల్లి రాజారావు సీనియర్ తెలుగుదేశం నేతలు చేబ్రోలు వసంతరావు మంచాల శ్రీనివాసులు నాయుడు బలుమూరి సుబ్బారావు గోసు మహేష్ యాదవ్ భోజనపు ఆనంద్ మండవ బాలయ్య షేక్ భాదుల్లా దొరస్వామి నాయుడు వెలుగోటి కిశోర్ జూపల్లి బాలాజీ షేక్ బాజీ తిరుపతి ఆచారి కటకం ప్రసన్నకుమార్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ర్యాలీలో ఎమ్మెల్యే




**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ర్యాలీలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి నెల మూడవ శనివారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్లాస్టిక్ కవర్ల నిషేధానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జలదంకి మండలం నాయకులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధంపై విద్యార్థులు ర్యాలీ



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం సోమశిల గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక మెయిన్ పాఠశాల విద్యార్థులు శనివారం పారిశుద్ధంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులు నినాదాలు చేశారు. జబ్బులు రాకుండా మురికి కాలువలు వద్ద బ్లీచింగ్ చెల్లించుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోమశిల మాజీ సర్పంచ్, మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఉప్పల విజయ్ కుమార్, తెలుగుదేశం తెలుగు నాడు ట్రేడింగ్ యూనియన్ అధ్యక్షులు పోకల శ్రీనివాసరెడ్డి, ప్రధానోపాధ్యాయులు గుండు బోయిన పెంచలయ్య, ప్రసాద్, ఉపాధ్యాయులు ఏ.సురేష్, కృష్ణవేణి, గ్రామపంచాయతీ నాయకులు ఉల్లి రాంబాబు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్




**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్25 గ్రామాలలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ జరిగినది. ఈ సందర్భంగా గ్రామాలలోని పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. మురికి కాలువల వద్ద బ్లీచింగ్ చెల్లించారు. రోడ్డుకు ఇరువైపులు ఉన్న చెత్తను ఎత్తివేసి దూర ప్రాంతాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పాతాళపల్లి చెరువు వేలంపాట వాయిదా

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం పాతాళపల్లి గ్రామంలోని చేపల చెరువుకు శనివారం వేలంపాట జరగవలసి ఉండగా పాటదారులు పాల్గొనడం పోవడంతో సెప్టెంబర్ మూడో తేదీకి వాయిదా వేసినట్లు పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటలకు సచివాలయంలో చేపల వేలం పాట జరుగుతుందని తెలిపారు.

# అభివృద్ధి పనుల విషయంలో అలసత్వం వద్దు

- భక్తులకు ఇలాంటి అసౌకర్యం లేకుండా చూడండి
- మేయర్ స్రవంతి జయవర్ధన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పండుగ సందర్భంగా నగర వ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న వినాయక విగ్రహాల నిమజ్జనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయం మేయర్ చాంబర్‌లో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనుల విషయంలో అలసత్వం వహించరాదని, నిర్ణీత సమయంలోగా పనులన్నీ నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంట్రాక్టర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదించిన అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. రానున్న వినాయక చవితి పండుగ సందర్భంగా స్థానిక ఇరుకళల పరమేశ్వరి ఆలయం సమీపంలోని గణేష్ నిమజ్జనం ఘాట్, పెన్నా బ్యారేజీ తిక్కన పార్కు వద్ద నిమజ్జనం కోసం పనులను వేగవంతం చేయాలని మేయర్ సూచించారు. అదేవిధంగా వర్షాల నేపథ్యంలో నగరవ్యాప్తంగా లోతట్టు ముంపు ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను మేయర్ సూచించారు. భారీ వర్షాలకు అండర్ బ్రిడ్జి ప్రాంతాలలో వర్షపు నీరు చేరి రవాణాకు అడ్డంకిగా మారకుండా అప్రమత్తంగా ఉండి అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది విధులను నిర్వర్తించాలని ఆదేశించారు. వర్షాకాలంలో త్రాగునీరు కలుషితం కాకుండా అన్ని ప్రాంతాలలో స్వచ్ఛమైన తాగునీరు సరఫరా అయ్యేలా ఎప్పటికప్పుడు తాగునీటి క్వాలిటీ చెక్ చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రతి సోమవారం అందుకునే విజ్ఞప్తులను నిర్దేశించిన గడువు లోపల పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని సూచించారు. నగరవ్యాప్తంగా అన్ని ప్రధాన మార్గాలలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసి ఏడాదిన్నర కావస్తున్న పనులు ప్రారంభించకపోవడం, 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి చేయవలసిన ప్రతిపాదనల ఆలస్యంపై మేయర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పై కార్యక్రమం లో నగరపాలక సంస్థ, పబ్లిక్ హెల్త్ ఎస్ఈలు రామ్ మోహన్ రావు, టి.మోహన్, ఈఈలు శేషగిరిరావు, అనిల్ కుమార్, డీఈలు ప్రసాద్, రఘురాం, ముజాహిద్దీన్, సుధేష్ణ, ఏఈలు శ్రీకాంత్, అంకా లింగం, ఫాజిల్, జిక్కి వరలక్ష్మి, నరేంద్ర, సూపరింటెండెంట్ ఇనాయతుల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9000483583

# మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డికి అండగా ఉంటాం..

## వైసీపీ మాజీ మంత్రి కాకాణి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి మాజీ ఎమ్మెల్యేపై ఇటీవల కూటమి ప్రభుత్వం అనేకమంది వైసీపీ చెందిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. అదేవిధంగా కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిపై ఇటీ అత్యాయత్నం కేసు నమోదు చేయడం జరిగింది. శనివారం మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి గృహానికి వెళ్లి వారి సతీమణి పరామర్శించి మేము, పార్టీ అండగా ఉంటుందని, ఎన్డీఏ ప్రభుత్వం పెట్టే తప్పుడు కేసులకు భయపడే ప్రసక్తే లేదని తెలిపారు. అనంతరం కాకాని మాట్లాడుతూ, పది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అని వారిపై కేసులు నమోదు చేయడం కావలి ప్రజల్లో అభద్రత పరిణామం చోటుచేసుకునిందని ప్రజాస్వామ్యాన్ని ప్రజలే కాపాడాలని తెలిపారు. అలాగే ప్రస్తుత నియోజకవర్గం మారిందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సౌమ్యుడు మంచి వ్యక్తిని అని కావలి నియోజకవర్గం ప్రజలకు తెలుసునని అందుకే రెండుసార్లుగా ఎమ్మెల్యేని గెలిపించారని, అక్రమ కేసులు రోజు రోజుకి పెరిగిపోతున్నాయి తెలిపారు. దాడులు జరుగుతుంటే పోలీసులు మౌనం వహిస్తున్నారని, జిల్లా పోలీసు ఉన్నత అధికారులు జీతాల కోసం పనిచేస్తున్నారని శాంతిని భద్రతల పర్యవేక్షణలో పోలీస్ అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గం వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకయ్యస్వామి 18వ ఆరాధన మహోత్సవం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఏసీ నగర్‌లోని కలియుగ అవతారం ఆది దేవుని ప్రతిరూపం అవధూత శ్రీశ్రీశ్రీ భగవాన్ వెంకయ్య స్వామివారి దేవస్థానం నందు 18వ ఆరాధన మహోత్సవం సందర్భంగా ఉదయం 4 గంటలకు ధుని పూజ, 5గంటలకు సుప్రభాతం, అభిషేకం 6 గంటలకు హారతి, ప్రసాద వినియోగం తదుపరి నిత్యపూజలు జరుగుతాయి. ఉదయం 10 గంటలకు శ్రీ స్వామి వారి బిక్షాటన కార్యక్రమం మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాద వినియోగం జరుగును. సాయంత్రం 4 గంటలకు శ్రీ స్వామి వారికి పూజా కార్యక్రమాలు 7 గంటలకు తీర్థ ప్రసాద వినియోగం రాత్రి 9 గంటలకు నగరోత్సవం జరుగును. ఆగస్టు 24 ఉదయం 6 గంటల నుండి ఆగస్టు 25 ఉదయం 6 గంటల వరకు అఖండ సంకీర్తన' ఓం నారాయణ - ఆది నారాయణ' అను నామస్మరణంతో భజన కార్యక్రమాలు జరుగును. పై కార్యక్రమంలో భక్తులెల్లరూ పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీ స్వామి వారి కృపకు పాత్రులగుదురని దేవస్థాన సేవా యూత్ వారు తెలిపారు.

# సిద్దిపేట మార్కెటింగ్ కేంద్రాల్లో పర్యటించిన కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ 2.0 కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్దేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ అమలుకై వివిధ అంశాలపై అధ్యయనం చేసేందుకు రాష్ట్ర మున్సిపల్ కమిషనర్లకు తెలంగాణ - తమిళనాడు ప్రాంతాలలో ఐదు రోజుల స్టడీ టూర్‌ను నిర్వహిస్తున్నారు. శనివారం తెలంగాణ రాష్ట్రం సిద్దిపేట పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని బయో సిఎన్జి ప్లాంట్, స్లాటర్ హౌస్, ఇంటిగ్రేటెడ్ మార్కెటింగ్ కేంద్రాలలో బృంద సభ్యులతో కలిసి నెల్లూరు నగర్ పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పాల్గొని వివిధ అంశాలపై అధ్యయనం చేశారు.

# వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను సందర్శించిన కమిషనర్ నందన్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ 2.0 కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్దేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ అమలుకై వివిధ అంశాలపై అధ్యయనం చేసేందుకు రాష్ట్ర మున్సిపల్ కమిషనర్లకు తెలంగాణ-తమిళనాడు ప్రాంతాలలో ఐదు రోజుల స్టడీ టూర్‌ను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరంలో జవహర్ నగర్ ప్రాంతంలో దక్షిణ భారతదేశంలోనే మొట్ట మొదటి అతి పెద్దదైన వేస్ట్ టు ఎనర్జీ ప్లాంటును బృంద సభ్యులతో కలిసి నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ సందర్శించి వివిధ అంశాలపై అధ్యయనం చేశారు.

# ఘనంగా శ్రీకృష్ణుని గ్రామోత్సవం కార్యక్రమం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం శంఖవరం గ్రామంలో ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా శనివారం శ్రీకృష్ణుని గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు దుత్తలూరు శంఖవరం శాఖ కార్యనిర్వాహక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ పరమాత్మకు ఉదయాన్నే ప్రత్యేక పూజలు జరిపించి భగవద్గీత పఠనం గావించారు భక్తులు ఉదయాన్నే స్వామివారి సంతకుచేరి భక్తిశ్రద్ధలతో స్వామివారి కార్యక్రమాలలో పాల్గొని విద్యాప్రసాదాలు స్వీకరించారు మధ్యాహ్నం స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి రథంపై అధిష్టింపజేశారు భక్తులు స్వామివారి రథం వెంబడి కోలాహలంగా కృష్ణం వందే జగద్గురుం అంటూ జై శ్రీకృష్ణ జై శ్రీకృష్ణ అంటూ నినాదాలు చేస్తూ ఆనంద ఉత్సాహాలతో స్వామివారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్వామివారి భక్త బృందం గ్రామ పెద్దలు గ్రామస్తులు ఉన్నారు.